# శివనగర్ కాలనీలో పందుల స్వైరవిహారం: త్వరలోనే పరిష్కరిస్తామన్న మున్సిపల్ కమిషనర్

**కనిగిరి : ప్రజలకి చేరువ**

స్థానిక కనిగిరి పట్టణంలోని శివనగర్ కాలనీలో గత కొంతకాలంగా పందుల సంచారం మితిమీరిపోవడంతో స్థానిక నివాసితులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పందులు కాలనీలోని మురుగు కాలువలను చిందరవందర చేస్తూ మలినం పెంచుతుండటంతో అపరిశుభ్రత నెలకొంది. ఈ కారణంగా దోమల ఉధృతి పెరిగి కాలనీ వాసులు విష జ్వరాల బారిన పడుతున్నారు. చిన్న పిల్లలు, వృద్ధులు అనారోగ్యంతో ఆసుపత్రుల పాలవుతుండటంతో స్థానికుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది.

**- వారంలోగా పందుల తరలింపు మున్సిపల్ కమిషనర్ హామీ.....**

ఈ తీవ్రమైన సమస్యపై కనిగిరి మున్సిపల్ కమిషనర్ శ్రీధర్ స్పందిస్తూ కీలక ప్రకటన చేశారు. పందుల యజమానులతో మాట్లాడడం జరిగిందని వారు పది రోజులు గడువు



ఇవ్వమని అడగగా మహాశివరాత్రి వెళ్లిన వారం రోజుల్లోపు పందులు పూర్తిస్థాయిలో పట్టణంలో తిరగకుండా చేస్తామని వారు తెలిపారని ఆయన తెలియజేశారు. అలా చెయ్యని పక్షంలో కాలనీలో పందుల బెడదను శాశ్వతంగా తొలగించేందుకు పక్కా ప్రణాళికతో ఉన్నామని ఆయన తెలిపారు. వారం రోజుల్లో సమస్యను వారు పరిష్కరించని యెడల పోలీస్ ఎస్కార్ట్ సహాయంతో కాలనీలోని పందులన్నింటినీ పట్టుకుని అక్కడి నుండి తరలిస్తామని స్పష్టం చేశారు. పందుల యజమానులు సహకరించని పక్షంలో కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

**- పట్టణంలో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి....**



డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి సంబంధించి కమిషనర్ మాట్లాడుతూ, వార్డు స్థాయిలో ముగ్గురు సభ్యులతో కూడిన ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఈ బృందం ద్వారా కాలువల్లో పేరుకుపోయిన సిల్టును తొలగించి, మలినం చేరకుండా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. పారిశుద్ధ్య పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ప్రజల ఆరోగ్యానికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూస్తామని పేర్కొన్నారు.

**- కుక్కల సంఖ్య నియంత్రణకు చర్యలు...**




పట్టణంలో కుక్కల బెడదను కూడా అరికట్టేందుకు మున్సిపాలిటీ సిద్ధమైంది. వీధి కుక్కల సంఖ్య పెరగకుండా వాటికి సంతానోత్పత్తి నిరోధక ఇంజెక్షన్లు ఇప్పించే ప్రక్రియను వేగవంతం చేస్తామని కమిషనర్ తెలిపారు. తద్వారా భవిష్యత్తులో కుక్కల సంఖ్య తగ్గి, ప్రజలకు రక్షణ లభిస్తుందని ఆయన వివరించారు. ప్రజల ఫిర్యాదులపై తక్షణమే స్పందించి సమస్యలను పరిష్కరిస్తామని ఈ సందర్భంగా ఆయన భరోసా ఇచ్చారు.

# అమరావతి అసెంబ్లీలో చేనేత వస్త్రాల సందడి







**- ఆప్కో స్టాల్‌ను సందర్శించిన మంత్రి సవిత, డిప్యూటీ స్పీకర్ రఘురామ మరియు ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి**

**కనిగిరి : ప్రజలకి చేరువ**

అమరావతిలోని శాసనసభ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఆప్కో చేనేత స్టాల్ ప్రముఖుల సందర్శనతో కోలాహలంగా మారింది. రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రివర్యులు శ్రీమతి సవిత, ఆంధ్రప్రదేశ్ శాసనసభ డిప్యూటీ స్పీకర్ శ్రీ రఘురామ కృష్ణరాజు ఈ స్టాల్‌ను సందర్శించి చేనేత కళాకారుల నైపుణ్యాన్ని స్వయంగా పరిశీలించారు. కణిగిరి ఎమ్మెల్యే మరియు ఒంగోలు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు కీలక ప్రజాప్రతినిధులు పాల్గొని చేనేత రంగానికి తమ సంఘీభావాన్ని ప్రకటించారు. స్టాల్‌లోని వివిధ రకాల చేనేత వస్త్రాలు,




చీరలు మరియు ఇతర ఉత్పత్తులను ప్రజాప్రతినిధులు ఆసక్తిగా పరిశీలించారు. మన సంస్కృతికి ప్రతీకగా నిలిచే చేనేత వస్త్రాలను ప్రోత్సహించాల్సిన బాధ్యత అందరిపై ఉందని, అసెంబ్లీ ప్రాంగణంలో ఇటువంటి ప్రదర్శనలు ఏర్పాటు చేయడం వల్ల నేతన్నల కష్టానికి తగిన గుర్తింపు లభిస్తుందని సందర్శకులు అభిప్రాయపడ్డారు.

**చేనేత వైభవానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్న నేతలు....**

ముఖ్యంగా డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న చేనేత కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. మంత్రి సవిత నేతృత్వంలో చేనేత రంగానికి పూర్వ వైభవం తెచ్చేలా చర్యలు తీసుకుంటున్నామని, అందులో భాగంగానే ప్రజాప్రతినిధులందరికీ మన నేతన్నల ఉత్పత్తులను పరిచయం చేసేందుకు ఈ స్టాల్‌ను ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఈ సందర్భంగా స్టాల్ నిర్వహకులు మరియు ఆప్కో అధికారులకు నేతలు పలు సూచనలు చేస్తూ, ప్రజల్లో చేనేత వస్త్రాల పట్ల ఆదరణ పెంచేలా మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. నేతన్నల నైపుణ్యానికి అద్దం పట్టిన ఆప్కో ప్రదర్శన ?ఈ సందర్శనలో సీనియర్ నాయకులు శ్రీ హరిరామ జోగయ్య, శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్, నల్లమిల్లి రామకృష్ణ, దామచర్ల జనార్దన్, ముత్తుముల అశోక్ రెడ్డి, మరియు ఇంటూరి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# వైస్ ఎంపీపీ నూతన గృహప్రవేశ వేడుకలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కదిరి బాబూరావు





**చంద్రశేఖరపురం : ప్రజలకి చేరువ**

మండల వైస్ ఎంపీపీ దుగ్గిరెడ్డి ప్రతాప్ రెడ్డి నిర్మించుకున్న నూతన గృహప్రవేశ మహోత్సవం గురువారం ఉప్పలపాడు గ్రామంలో వైభవంగా జరిగింది. ఈ శుభకార్యానికి కనిగిరి మాజీ ఎమ్మెల్యే, విశాఖపట్నం పార్లమెంట్ పరిశీలకులు కదిరి బాబూరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నూతన గృహంలోకి అడుగుపెట్టిన ప్రతాప్ రెడ్డి కుటుంబ సభ్యులకు ఆయన పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.



**- రాజకీయ ప్రముఖుల సందడి......**

ఈ వేడుకలో కనిగిరి నియోజకవర్గ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ పాల్గొని ప్రత్యేక అభినందనలు తెలిపారు. ప్రతాప్ రెడ్డి సామాన్య ప్రజలకు అందుబాటులో ఉంటూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారని ఈ సందర్భంగా నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన ముఖ్య నాయకులు, మండల స్థాయి ప్రజాప్రతినిధులు, భారీ సంఖ్యలో కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొని సందడి చేశారు. అతిథుల రాకతో ఉప్పలపాడు గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.

# ఉరుసు మహోత్సవంలో పాల్గొన్న ముత్తుముల క్రిష్ణ కిశోర్





**రాచర్ల : ప్రజలకు చేరువ**

రాచర్ల మండలం చోళ్ళవీడు గ్రామంలో నిర్వహించిన మస్తాన్ దర్గా ఉరుసు మహోత్సవం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగింది. గ్రామస్తుల ఆహ్వానం మేరకు ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకుడు ముత్తుముల క్రిష్ణ కిశోర్ రెడ్డి పాల్గొని దర్గాను సందర్శించి ప్రత్యేక దువా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మతసామరస్యం మరియు సౌభ్రాతృత్వం మన సమాజానికి బలం అని పేర్కొన్నారు. అన్ని మతాల పండుగలు ప్రజల్లో ఐక్యతను పెంపొందిస్తాయని తెలిపారు. గ్రామ ప్రజల శాంతి, అభివృద్ధి కోసం ప్రార్థనలు చేశారు. అనంతరం దర్గా కమిటీ సభ్యులు, గ్రామస్థులు క్రిష్ణ కిశోర్ శాలువా పూల మాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు, భక్తులు మరియు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నవమ వార్షికోత్సవ వేడుకలో పాల్గొన్న ముత్తుముల క్రిష్ణ కిశోర్





**గిద్దలూరు : ప్రజలకు చేరువ**

గిద్దలూరు పట్టణంలోనీ నాయిబ్రాహ్మణ కాలనీ నందు శ్రీ గణపతి త్యాగరాజ సమేత అభయ రామస్వామి దేవాలయం నందు నవమ వార్షికోత్సవ వేడుకలు భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించబడ్డాయి ఈ పవిత్ర కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకుడు ముత్తుముల క్రిష్ణ కిశోర్ రెడ్డి పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజల సుఖశాంతి, ఆయురారోగ్యాలు కలగాలని స్వామివారిని ప్రార్థించారు. ఆలయ వార్షికోత్సవాలు మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడే ఆధ్యాత్మిక పండుగలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ నాయకులు, భక్తులు,నాయిబ్రాహ్మన పెద్దలు , కమిటీ సభ్యులు మరియు యువకులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు

# పెన్నం నరసింహులు ను పరామర్శించిన. మాజీ ఎమ్మెల్యే కదిరి

**చంద్రశేఖరపురం : ప్రజలకు చేరువ**



శీలంవారిపల్లి గ్రామానికి చెందిన పెన్నం నరసింహులు అనారోగ్యంతో బాధపడుతున్నారు. విషయం తెలుసుకున్న కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు గురువారం శీలంవారిపల్లిలో నరసింహులు నివాసగృహానికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకొని తగుజాగర్తలు తీసుకోవాలని సూచించారు. కనిగిరి ఏరియా ప్రభుత్వ వైద్య కళాశాల సూపరిండెంట్ వెంకట సుబ్బయ్య తో ఫోన్లో మాట్లాడి డయాలసిస్ కు ఏర్పాట్లు చేయాలని సూచించారు .ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మునగల వెంకట నారాయణ రెడ్డి, సర్పంచ్ షేక్ బుజ్జి, గోను చంద్రశేఖర్ రెడ్డి, కొట్టె శ్రీను,షేక్ అహమ్మద్, సైదయ్య, ముడియాల గోపి, షేక్ సత్తార్, రాజారత్నం, తదితరులు పాల్గొన్నారు.

## కనిగిరి కొండపై భక్తిశ్రద్ధలతో శివ హోమం మరియు పూర్ణాహుతి కార్యక్రమం



**కనిగిరి : ప్రజలకి చేరువ**
కనిగిరి పట్టణంలోని కొండపై వేంచేసియున్న శివాలయ కమిటీ ఆధ్వర్యంలో నేటి ఉదయం ఆధ్యాత్మిక శోభ ఉట్టిపడేలా విశేష హోమ కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలోని బొడ్డుసావిడి సమీపాన గల శివాలయంలో శాస్త్రోక్తంగా నిర్వహించిన ఈ హోమం అనంతరం అత్యంత భక్తిశ్రద్ధలతో పూర్ణాహుతి కార్యక్రమాన్ని పూర్తి చేశారు. లోకకల్యాణార్థం మరియు భక్తుల క్షేమం కోరి ఆలయ అర్చకులు వేద మంత్రోచ్ఛారణల మధ్య ఈ క్రతువును జరిపించారు.?ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో కనిగిరి పరిసర ప్రాంతాల నుండి వందలాదిగా భక్తులు తరలివచ్చారు. హోమ గుండం నుండి వెలువడే పవిత్ర ధూమాన్ని స్వీకరిస్తూ, భక్తులు ఆద్యంతం తన్మయత్వంతో శివ నామస్మరణ చేశారు. "ఓం నమః శివాయ" అనే పంచాక్షరీ మంత్రంతో ఆలయ ప్రాంగణం మారుమోగింది. పూర్ణాహుతి అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాల వితరణ జరిగింది. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమం భక్తులకు ఎంతో ఆధ్యాత్మిక ప్రశాంతతను చేకూర్చింది.

# అసెంబ్లీలో గళం విప్పిన గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి

**గిద్దలూరు : ప్రజలకి చేరువ**
ఆంధ్రప్రదేశ్ శాసనసభ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి తన నియోజకవర్గ సమస్యలపై, ప్రాంతీయ అభివృద్ధిపై గళమెత్తారు. రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన బడ్జెట్ అద్భుతంగా ఉందని కొనియాడారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అరాచక పాలన వల్ల కలిగిన నష్టాన్ని పూడ్చుతూ, రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేస్తున్న పవిత్ర యజ్ఞంలో ఈ బడ్జెట్ ఒక కీలక అడుగు అని ఆయన అభివర్ణించారు.

**– మార్కాపురం జిల్లా ఏర్పాటుపై హర్షం....**

దేశంలోనే వెనుకబడిన ప్రాంతాల్లో ఒకటైన పశ్చిమ ప్రకాశం జిల్లాకు గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవజ్ఞానయుత జిల్లాల విభజన వల్ల తీరని అన్యాయం జరిగిందని అశోక్ రెడ్డి



ఆవేదన వ్యక్తం చేశారు. అయితే, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి ఆ అన్యాయాన్ని గుర్తించి, మార్కాపురం కేంద్రంగా జిల్లాను ప్రకటించడం పట్ల ఆ ప్రాంత ప్రజల తరపున ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. కేవలం జిల్లా ప్రకటనతోనే సరిపెట్టకుండా, ఈ ప్రాంతాన్ని అన్ని విధాలా అభివృద్ధి పథంలో నడిపించాలని ఆయన కోరారు.?వెలిగొండ ప్రాజెక్టుపై గత ప్రభుత్వ మోసాలను ఎండగట్టిన ఎమ్మెల్యే పశ్చిమ ప్రకాశం ప్రాంత జీవనాడి అయిన వెలిగొండ ప్రాజెక్టు విషయంలో గత వైఎస్ఆర్ ప్రభుత్వం ప్రజలను మోసగించిందని అశోక్ రెడ్డి మండిపడ్డారు. ఒక్క ఎకరానికి కూడా నీరు ఇవ్వకుండా, కేవలం రాజకీయ లబ్ధి కోసం ప్రాజెక్టును జాతికి అంకితం చేస్తున్నట్లు ప్రకటించి వెనుకబడిన ప్రాంత ప్రజల కళ్లకు గంతలు కట్టారని విమర్శించారు. ప్రస్తుత ప్రభుత్వం బడ్జెట్‌లో వెలిగొండ ప్రాజెక్టుకు భారీగా నిధులు కేటాయించడం రైతాంగం పట్ల ఉన్న నిబద్ధతకు నిదర్శనమని పేర్కొన్నారు. త్వరలోనే ముఖ్యమంత్రి స్వయంగా ప్రాజెక్టు పనులను పరిశీలించనున్నారని, నీటిపారుదల శాఖ మంత్రి నిరంతర పర్యవేక్షణలో పనులు వేగవంతం కావడం శుభపరిణామమని తెలిపారు.

**– పంచాయతీరాజ్ మరియు విద్యా రంగాల్లో పురోగతి...**

ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో పంచాయతీరాజ్ వ్యవస్థ పునర్వైభవం పొందుతోందని ఆయన కొనియాడారు. గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిన సర్పంచ్‌ల వ్యవస్థకు జీవం పోస్తూ, లక్షలాది మందికి శిక్షణ ఇవ్వడం అభినందనీయమన్నారు. ముఖ్యంగా జలజీవన్ మిషన్ కింద మార్కాపురం జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలకు ప్రతి ఇంటికి తాగునీరు అందించే లక్ష్యంతో రూ. 1290 కోట్లు కేటాయించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. అలాగే, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో విద్యా రంగానికి భారీగా నిధులు కేటాయించడం వల్ల వెనుకబడిన ప్రాంతాల్లోని విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.?పరిశ్రమల స్థాపన ద్వారా ఉద్యోగ కల్పన చేపట్టి, తద్వారా సంపద సృష్టించి ఆ సంపదను సంక్షేమ పథకాలకు మళ్లించాలన్న ప్రభుత్వ విధానం రాష్ట్ర భవిష్యత్తుకు భరోసానిస్తుందని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి స్పష్టం చేశారు.

## హజ్ యాత్రకు రూ.లక్ష కేటాయింపుపై హర్షం వ్యక్తం చేసిన టిడిపి నాయకులు





**చంద్రశేఖరపురం : ప్రజలకు చేరువ**
తెలుగుదేశం పార్టీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎన్నికల హామీని అమలు చేస్తూ రాష్ట్ర బడ్జెట్లో హజ్ యాత్రకు ఒక్కొక్కరికి రూ.లక్ష రూపాయలు కేటాయించిన నేపథ్యంలో టిడిపి సీనియర్ నాయకులు షేక్ నాయబ్ రసూల్ (బడే), మహారాష్ట్ర చంద్రపూర్, ఆర్.కె. వలి హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ముస్లిం మైనారిటీల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చుతూ హజ్ యాత్రికులకు ఆర్థిక భారం తగ్గించేలా తీసుకున్న ఈ నిర్ణయం అభినందనీయమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమానత్వ దృక్పథంతో అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేస్తున్నారని కొనియాడారు హజ్ యాత్ర ముస్లిం సోదరులకు అత్యంత పవిత్రమైన ధార్మిక కార్యక్రమమని, ఆ యాత్రలో పాల్గొనే భక్తులకు ప్రభుత్వ సహాయం ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని అన్నారు. ఈ నిర్ణయం వల్ల ఆర్థికంగా బలహీన వర్గాలకు చెందిన అనేక మంది యాత్రికులు ప్రయోజనం పొందుతారని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఘనంగా చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు





**– వేడుకల్లో పాల్గొన్న కొండిశెట్టి వెంకటరమణయ్య**

**పామూరు, ప్రజలకి చేరువ**
పామూరు పట్టణంలో చత్రపతి శివాజీ మహారాజ్ 396వ జయంతి వేడుకలను పామూరు ఆరె మరాటి సోదరులు పేటలోని శ్రీ కోదండరామ స్వామి దేవస్థానం వద్ద గురువారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా చత్రపతి శివాజీ జ్యోతి పజ్జలన చిత్రపటానికి పూలమాల, పాలాభిషేకం,జెండా ఆవిష్కరణ శోభయాత్ర కార్యక్రమాలను పామూరు గ్రామ పంచాయితీ కార్య నిర్వహణ అధికారి అరవింద రెడ్డి బిజెపి సీనియర్ నాయకులు కొండశెట్టి వెంకట రమణయ్య పాల్గొని ప్రారంభించారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రాష్ట్ర బిజెపి నాయకులు కొండిశెట్టి వెంకట రమణయ్య మాట్లాడుతూభారత దేశ చరిత్రలో స్వరాజ్య స్థాపనకు ప్రతీకగా నిలిచి స్వ ధర్మాన్ని పాటిస్తూ పరమతసహనం కలిగిన మహానుభావుడు ఛత్రపతి శివాజీ మహారాజు. 1630 ఫిబ్రవరి 19న మహారాష్ట్రలోని శివనేరి కోటలో శివాజీ జన్మించారు. తల్లి జీజాబాయి ఆయనలో ధర్మభావం, దేశభక్తి నాటగా, గురువు దాదాజీ కొండదేవ్..యుద్ధకళలు, పరిపాలనా నైపుణ్యాలను బోధించారు.బాల్యంలోనే శివాజీ స్వరాజ్య స్వప్నాన్ని కలగన్నారు..స్వరాజ్య స్థాపన ఒక విప్లవాత్మక ఆలోచన ఆ కాలంలో మొఘల్ మరియు ఆదిల్షాహీ సామ్రాజ్యాల ప్రభావం ఎక్కువగా ఉండేది. అటువంటి పరిస్థితుల్లో "హైందవ స్వరాజ్యం" అనే భావనను ప్రజల్లో నాటడం గొప్ప విప్లవాత్మక ఆలోచన.ఇది కేవలం రాజకీయ స్వాతంత్ర్యం కాదు సాంస్కృతిక, ఆర్థిక స్వావలంబనకు కూడా పునాది. సైనిక ప్రతిభ -- గెరిల్లా యుద్ధతంత్రం శివాజీ గెరిల్లా యుద్ధ విధానానికి ప్రఖ్యాతి గాంచారు. చిన్న దళాలతో వేగంగా దాడులు చేసి శత్రువును మోసగించడం ఆయన ప్రత్యేకత. అఫ్జల్ ఖాన్ తో జరిగిన సంఘటనలో ఆయన ధైర్యం, చాకచక్యం స్పష్టంగా కనిపిస్తుంది. అలాగే ఔరంగజేబు వంటి శక్తివంతమైన చక్రవర్తిని సవాలు చేయడం ఆయన సంకల్పబలం.పరిపాలనా నైపుణ్యం శివాజీ పరిపాలనలో "అష్టప్రధాన మండలి" వ్యవస్థ అమలు చేశారు. శోభాయాత్ర అనంతరం భోజన వితరణ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆర్య మరాఠీ సంఘం అధ్యక్షులు జాజం శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు అంబారం శ్రీనివాసులు, కార్యదర్శి ముజ్జే నరసయ్య, ట్రెజరర్ దయందే రామాంజనేయులు, జాజం నాగేశ్వరరావు, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు జాజం సుబ్బయ్య. బిజెపి మండల అధ్యక్షులు ఉమ్మడిశెట్టి శ్రీను, పామూరు పిరమిడ్ జానకేంద్రం బృందం, బజరంగదళ్, ఆర్య మరాఠీ సోదరులు, మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు

## పెదరాజుపాలెం సర్వేలను పరిశీలించిన ఎంపీడీవో బ్రహ్మయ్య




**సి ఎస్ పురం, ప్రజలకు చేరువ**
మండలంలోని పెదరాజుపాలెం గ్రామంలో జరుగుతున్న వివిధ ప్రభుత్వ సర్వే కార్యక్రమాలను గురువారం ఎంపీడీవో ఎల్. బ్రహ్మయ్య ప్రత్యక్షంగా పరిశీలించారు. గ్రామంలో నిర్వహిస్తున్న యుఎఫ్ఎస్ సర్వే, అక్షర ఆంధ్ర కార్యక్రమం, ఇంటి పన్ను వసూళ్ల పురోగతిని ఆయన సమీక్షించి సిబ్బందికి పలు సూచనలు చేశారు.ప్రభుత్వం చేపట్టిన ప్రతి సర్వేను ఖచ్చితత్వంతో, పారదర్శకంగా పూర్తి చేయాలని, వివరాలు సక్రమంగా నమోదు చేయాలని అధికారులకు సూచించారు. ఇంటి పన్ను వసూళ్లలో నిర్లక్ష్యం వహించకుండా ప్రజలకు అవగాహన కల్పించి వసూళ్లను వేగవంతం చేయాలని తెలిపారు.అనంతరం గ్రామంలోని ఎస్ డబ్ల్యూపీఎస్ను పరిశీలించి అక్కడి నిర్వహణపై వివరాలు తెలుసుకున్నారు. తదుపరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. భోజన నాణ్యత, పరిశుభ్రతపై సంతృప్తి వ్యక్తం చేస్తూ సిబ్బందిని అభినందించారు., ఈ కార్యక్రమాలలో టిడిపి నాయకులు దర్శి ఆది నారాయణ, విఆర్ఓ మాల్యాద్రి, పంచాయతీ కార్యదర్శి మనోజ్ కుమార్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# సాంకేతికతను వినియోగించుకోవడంలో మై టిడిపి యాప్ కీలకం







**– బొబ్బూరి రమేష్**

**చంద్రశేఖరపురం : ప్రజలకి చేరువ ఫిబ్రవరి 19**
మండల కేంద్రంలోని టిడిపి కార్యాలయంలో గురువారం మై టిడిపి యాప్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఒంగోలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు, కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు మండల టిడిపి అధ్యక్షులు బొబ్బూరి రమేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా పలువురు టిడిపి నాయకులు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి మై టిడిపి యాప్ ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. గ్రామ స్థాయి కార్యకర్తల నుండి రాష్ట్ర స్థాయి నాయకత్వం వరకు అందరినీ ఒకే వేదికపైకి తీసుకురావడంలో ఈ యాప్ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. పార్టీ కార్యక్రమాలు, ప్రభుత్వ వైఫల్యాలపై సమాచారం, ప్రజా సమస్యల నమోదు ప్రక్రియను సులభతరం చేయడంలో యాప్ దోహదపడుతుందని వివరించారు.ప్రతి కార్యకర్త తమ ఫోన్ లో మై టిడిపి యాప్ ను డౌన్లోడ్ చేసుకొని ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు. రాబోయే కార్యక్రమాలను విజయవంతం చేయడానికి సాంకేతికతను వినియోగించుకోవడం అవసరమని తెలిపారు. మై యాప్ గోడ పత్రికలను అవిష్కరించారు ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ చెరుకుపల్లి వెంకటరెడ్డి, జిల్లా పార్లమెంట్ కార్యదర్శి యన్ సి చెన్నమ్మ మాలకొండయ్య, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు కూటగుళ్ల మహబూబ్ బాషా, క్లస్టర్ ఇంచార్జి కోనంగి వెంకటకొండయ్య, పట్టణ అధ్యక్షులు వెంకటాద్రి, దాసరి మల్లికార్జున, మాజీ ఐ టిడిపి అధ్యక్షులు మాదినేని శ్రీనివాసులు, మండలంలోని 23 గ్రామ పంచాయతీల టిడిపి అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జి లు, పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.